

నేటి నుంచి ఇంటింటా కేన్సర్ సర్వే

డిఎంహెచ్ఒ శర్మిష్ట

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఈ నెల 14వ తేదీ నుంచి తొమ్మిది నెలల పాటు ఎఎన్ఎంలు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటికి వెళ్లి కేన్స్ సర్వే చేస్తారని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ శర్మిష్ట తెలిపారు. ఎవరికైనా కేన్సర్ లక్షణాలు ఉంటే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలందిస్తారని తెలిపారు. ఏలూరులోని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శర్మిష్ట కేన్సర్ ఎస్ఎఎఎన్ఎస్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్యక్రమానికి సంబంధించి బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మిష్ట మాట్లాడుతూ త్వరలోనే 0 - 19 ఏళ్ల పిల్లలందరికీ కేన్సర్ బారిన పడకుండా స్క్రీనింగ్ చేయించనున్నట్లు తెలిపారు. సాన్స్ ప్రోగ్రామ్‌కి సంబంధించి 0 - 5 ఏళ్ల పిల్లల్లో వచ్చే నిమోనియా వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అయోమయంలో..

సాగునీటి సంఘాల ఎన్నికలు..!

ఈ నెల 21 జరగాల్సిన ఎన్నికలను వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం?

అధికారికంగా నేడో, రేపో ప్రకటించే అవకాశం

ఓటర్ల జాబితాపై రెవెన్యూ అధికారులు తీరు చర్చనీయాంశం

ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరుపై ఆది నుంచి విమర్శలే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సాగునీటి సంఘాల ఎన్నికలపై అయోమయం నెలకొంది. ఈ నెల 21న జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత నాయకులకు అనుకూలంగా ఉన్న సమయంలో సాగునీటి సంఘాల ఎన్నికలను నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. 2016లో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం గడువు పూర్తయినా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా అడ్డగోలుగా ముందుకు సాగుతోంది. దీంతో కాలువల ఆధునికీకరణ వంటి పనులు పూర్తిగా పడకేసిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులు ఎంతగానో హర్షించారు. ఎన్నికలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మీద విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను పార్టీ కార్యక్రమంగా చూస్తున్న పరిస్థితి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్టోబర్ 16న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించి 40 రోజుల్లో పూర్తి చేస్తామని స్వయంగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కానీ జరగలేదు. ఆ తేదీన ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయలేదు. దీంతో రైతుల్లో తీవ్ర చర్చ కొనసాగింది. దీంతో అక్టోబర్ 21న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన తొలి నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబర్ 22 నుంచి 31వ తేదీ మధ్య ప్రాదేశిక నియోజకవర్గాలు ఖరారు చేస్తారని తెలిపారు. నవంబర్ ఒకటి నుంచి రెండో తేదీ మధ్య ఈ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలను పరిష్కరించి ప్రాదేశిక నియోజకవర్గాల జాబితా ప్రకటిస్తారన్నారు. నవంబర్ ఆరు నుంచి 11వ తేదీ మధ్య ఓటర్ల జాబితా సిద్ధం చేసి అభ్యంతరాల స్వీకరణ అనంతరం 13న తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. నవంబర్ 20వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, 21వ తేదీన సాగునీటి సంఘాల ప్రతినిధులను ఎన్నుకునేందుకు సాధారణ సర్వసభ్య సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో మేజర్ వాటర్ యూజర్స్ అసోషియేషన్స్ ప్రాదేశిక నియోజకవర్గాలు 92, మైనర్ 253, మీడియా 11, రెండు ప్రాజెక్టు కమిటీగా తేల్చారు. పశ్చిమగోదావరి జిల్లాలో మేజర్ యూజర్స్ అసోసియేషన్‌లో 98, మైనర్-14, ప్రాజెక్టు కమిటీగా ఒకటిగా తేల్చారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో ఎన్నికలను వాయిదా వేయాలనుకోవడం ఏంటో ఏ ఒక్కరికీ అర్థం కాకుండా పోయింది.

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక వాయిదా వేయొచ్చా?

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ అంతా చట్టం పరిధిలోనే జరుగుతోంది. అటువంటప్పుడు ఒకసారి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక ఇష్టానుసారంగా వాయిదా వేయడం సాధ్యమవుతుందా అన్న చర్చ ప్రజల్లో నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాక, నాయకులకు ఖాళీ దొరికాక ఎన్నికలు నిర్వహించాలని అనుకోవడం ఏంటో జనాలకు అంతుచిక్కడం లేదు. సాగునీటి సంఘాల ఎన్నికలు సకాలంలో నిర్వహిస్తారా.. ఇష్టానుసారం అన్నట్లు తయారు చేస్తారో చూడాల్సి ఉంది.

రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శలు

సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతోంది. ఓటర్ల జాబితాపై రెవెన్యూ అధికారులు తీరు చర్చనీయాంశంగా మారింది. ఈ నెల ఆరో తేదీ నుంచి 11వ తేదీ వరకూ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని తొలి నోటిఫికేషన్‌లో పేర్కోవడం జరిగింది. 13వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించాల్సి ఉంది. అసలు ఆ ప్రక్రియ జరిగిందో లేదో కూడా తెలియని పరిస్థితి. ఓటర్ల జాబితా సిద్ధం చేసిన తర్వాత పంచాయతీల వద్ద జాబితా డిస్‌ప్లే చేసి అభ్యంతరాలు స్వీకరించాల్సి ఉంది. ఈ విషయం రైతులకు తెలిసేలా మీడియా ద్వారా తెలియపర్చాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కూడా ఎక్కడా జరగలేదు. అసలు అభ్యంతరాల స్వీకరణకు ఓటర్ల జాబితా పెట్టారో లేదో కూడా ఏ ఒక్కరికీ తెలియని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ అధికారులు తమ సొంత కార్యక్రమంలా చేస్తున్నట్లు ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు సైతం సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాపై ఇప్పటివరకూ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

ఎన్నికల నియమావళిని పాటించాలి

కలెక్టర్ కె.వెట్రి సెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజవర్గ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి సూచించారు. కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ డిసెంబరు 5వ తేదీన నిర్వహించే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజవర్గ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకూ 2,659 మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. నామినేషన్ల స్వీకరణకు ఈ నెల 18వ తేదీ వరకూ గడువు ఉన్నందున ఇంకా ఆనాటికి మరిన్ని ఓటర్లు చేరే అవకాశం ఉందన్నారు. సాధారణ ఎన్నికలు మాదిరిగానే ఈ ఎన్నికలు కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని, ఈ దృష్ట్యా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళికి సంబంధించి ఏమైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత ఎంసిసి నోడల్ అధికారులను సంబంధిత ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు (బిజెపి), ఆర్.సత్యనారాయణ (ఆమ్‌ఆద్మీ), డిఎన్‌విడి ప్రసాద్ పి.ఆదిశేషు (సిపిఎం), యు.బాలానందం, ఎస్.అచ్యుత్‌బాబు, పివిఎన్. మూర్తి (టిడిపి) పాల్గొన్నారు.

వికలాంగులకు అధిక ప్రాధాన్యత...

వికలాంగులను ఆదుకోవడంలో అధిక ప్రాధాన్యతిస్తామని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి భరోసా ఇచ్చారు. కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం వికలాంగ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా ప్రతి శాఖలోనూ ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో సంబంధిత కార్యాలయాల్లో 15 రోజుల్లో ఫిర్యాదుల పరిష్కార అధికారులను నియమించి నివేదిక సమర్పించాలన్నారు. అదే విధంగా స్లాట్ ప్రకారం ప్రతి బుధ, శనివారాల్లో సదరమ్ సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను కూడా ఆహ్వానించాలన్నారు. తద్వారా చిరు వ్యాపారాలు చేసుకునేందుకు ముద్ర, తదితర రుణాలు పొందేందుకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో డిసెంబర్‌లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం, జనవరి 4న లూయూస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. 10వ తరగతి చదువుతున్న వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక విద్యాబోధన అందించాలన్నారు. జెడ్‌పి, మున్సిపల్ తదితర షాపింగ్ కాంప్లెక్స్‌లో వికలాంగుల షాపుల ఏర్పాటుకు తగు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు మాట్లాడారు. వికలాంగులు నిరభ్యంతరంగా సదరం ధ్రువ పత్రాల్లో తప్పులు సవరించుకోవాలన్నారు.

ఉద్దండుల ఉండికి రాజకీయ ప్రాధాన్యత

20 ఏళ్ల తర్వాత పూర్వ వైభవం

నామినేటెడ్ పదవుల్లో నియోజకవర్గానికి గుర్తింపు

ప్రజాశక్తి - భీమవరం

రాజకీయ ప్రస్థానంలో ఉద్దండుల ఉండికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందరో స్వాతంత్ర సమరయోధులు, రాజకీయ ఉద్దండుల నిలయంగా ఉండి ఉంది. ప్రస్తుతం ఉండి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ నేతలకు నామినేట్ పదవులు అధిక మొత్తంలో కేటాయింపులు జరిగాయి. 1987 నుంచి ఉండి నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా మారింది. గతంలో కలిదిండి రామచంద్ర రాజు (అబ్బాయిరాజు) ఐదు సార్లు ఎంఎల్‌ఎగా ఇక్కడి నుంచే గెలుపొంది పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు మంత్రివర్గంలో చిన్న పరిశ్రమల శాఖా మంత్రిగా, తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఒకసారి మినహా మిగిలిన అన్నిసార్లూ టిడిపి గెలుపొందినప్పటికీ ఆశించిన మేర నేతలకు పదవులు దక్కలేదు. అయితే 20 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గానికి నామినేట్ పదవుల కేటాయింపులో ప్రాధాన్యత దక్కింది. గతంలో నరసాపురం పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన ప్రస్తుత ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజును రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి స్థానం వరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించినప్పటికీ ఎన్నిక జరగాల్సి ఉంది. గతంలో ఉండి ఎంఎల్‌ఎగా పనిచేసిన ప్రస్తుత టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజుకు రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వేగేశ్న సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి)కి క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి లభించింది. జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న ఉన్న జుత్తుగ నాగరాజు, టిడిపి కాళ్ల మండల సీనియర్ నాయకుడు వీరవల్లి శ్రీనివాసులు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఉండి నియోజకవర్గాన్ని అధిక పదవులు వరించడంతో రాజకీయ చర్చకు దారి తీసింది. అయితే కొంతమంది కూటమి నేతలు నామినేట్ పదవుల కేటాయింపులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

శాసనసభ ఉపసభాపతిగా రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ఎందరో రాజకీయ ఉద్దండులు, స్వాతంత్ర సమరయోధులకు నిలయమైన ఉండి నియోజకవర్గం మరోసారి ప్రముఖ స్థానంలో నిలిచింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం ఉండి నియోజక వర్గానికి అత్యంత ప్రాధాన్యతిచ్చింది. నరసాపురం పార్లమెంట్ మాజీ సభ్యుడు, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామ కృష్ణంరాజును రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి స్థానం వరించింది. గతంలో ఐదు సార్లు శాసనసభ్యునిగా పనిచేసిన కలిదిండి రామచంద్రరాజు (అబ్బాయిరాజు) కొంతకాలం పాటు ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో చిన్న పరిశ్రమల శాఖా మంత్రిగా, చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు.

సబ్సిడీపై విత్తనాలు అందించాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రైతులకు, కౌలు రైతులకు రబీ సాగుకు అవసరమైన వరి, అపరాల విత్తనాలు సబ్సిడీపై అందించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక అన్నే భవనంలో రబీ విత్తన కొరతపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ సీడ్స్ వద్ద, రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన రబీ విత్తనాలు అందుబాటులో లేకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఎపి సీడ్స్ మధ్య సమన్వయ లోపం వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రబీలో కృష్ణా డెల్టా పరిధిలో రెండో పంట వరికి సాగునీరివ్వకపోవడం వల్ల రైతులు ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారన్నారు. పెసలు, మినుములు సాగుచేస్తున్న కృష్ణా డెల్టా రైతులకు అవసరమైన విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడీపై అందించాలని కోరారు. ఒకవైపు వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అపరాల విత్తనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఇతర జిల్లాల నుంచి ఎక్కువ ధరకు రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గోదావరి డెల్టా పరిధిలో వరి విత్తనాలు 50 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాకు అన్ని రకాల చర్యలూ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో విత్తన కొరతపై ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ఐటిడిఎ పిఒ, జెసి ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

గిరిజన ప్రాంతంలోని ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఐటిడిఎ పిఒ, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. బుట్టాయగూడెం మండలంలోని కెఆర్.పురంలోని ఐటిడిఎ కార్యాలయంలో ప్రజల వద్ద నుంచి ఆమె వినతులు స్వీకరించారు. అనంతరం వన్ ధన్ వికాస్ కేంద్రాలపై (విడివికె) సంభందిత అధికారులతో సమీక్షించారు. అనంతరం జిల్లా ఎస్‌పి కె.శివప్రతాప్‌కిషోర్‌తో కలిసి రెడ్డిగూడెం గ్రామంలో ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఎ, కెఆర్.పురం వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న మొబైల్ లైబ్రరీ బస్సును సందర్శించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. 1, 2వ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ వారితో సరదాగా కొంతసేపు గడిపారు. అనంతరం రాజానగరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలు తెలుసుకున్నారు. వీరితో పాటు జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఎస్.వెంకటరమణ, పోలవరం డిఎస్‌పి వెంకటేశ్వరరావు, పోలవరం ఇన్‌స్పెక్టర్ బాల సురేష్ బాబు, ఐటిడిఎ ఎపిఒ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలల మనోవికాసానికి క్రీడలు దోహదం : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

బాలల మనోవికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న పెరేడ్ గ్రౌండ్‌లో ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం పోలీస్ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలను ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులకు వంద మీటర్ల పరుగు పందెం, వాలీబాల్, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి 14వ తేదీ బాలల దినోత్సవంలో బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బాలల మనోవికాసానికి, శారీరక వ్యాయామానికి ఉపయోగపడే విధంగా పోటీలు చాలా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులో కూడా ముందంజలో ఉంటారన్నారు. నిత్యం వ్యాయామానికి సమయాన్ని కేటాయించాలని, దాని వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. 20 ఏళ్ల పాటు కష్టపడి చదివితే 80 ఏళ్ల పాటు తల ఎత్తుకొని జీవిస్తారని, తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎస్‌పి విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎన్ఎస్ఎస్.శేఖర్, ఎఆర్ డిఎస్‌పి శ్రీహరి, ఆర్ఐ పవన్‌కుమార్, సురేష్ చంద్ర, బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆర్ఎస్ ఐ నరేంద్ర, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విఆర్‌ఒలపై పని ఒత్తిడి తగదు

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్రంలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను, గ్రామ సచివాలయ సిబ్బందిని అధికారులు అన్ని పనులు ఒకేసారి చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక పక్క ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం... జియో టాగ్ హౌస్ సర్వే ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారని, ఒక పక్క విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది, బిఎల్‌ఒలుగా పనిచేస్తూ ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓట్ల ప్రక్రియలో తల మునకలవుతున్నారని, మరోపక్క విఆర్‌ఒలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టులు తయారు చేయడం, మరోపక్క ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లుల దగ్గర విఆర్‌ఒలు కస్టోడియన్ ఆఫీసర్లుగా ఉండడం, ఇసుక రీచ్‌ల వద్ద రాత్రులు, పగలు డ్యూటీలు చేయడం వంటి పనులు చేస్తున్నారని, ఒక మనిషి ఒకేసారి ఎన్ని పనులు చేయగలరని పేర్కొన్నారు. పైగా అన్యాయంగా విఆర్‌ఒలను సస్పెండ్ చేస్తున్నారని, వెంటనే విఆర్‌ఒలకు ఇసుక రీచ్‌ల దగ్గర డ్యూటీల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ప్రాధాన్యత క్రమంగా ప్రభుత్వానికి ఏ పని అవసరమనుకుంటే ఆ పనులు చెప్పాలని, అంతేగాని అధికారులు అన్ని పనులు ఒకేసారి చేయాలని ఒత్తిడి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఒకపక్క ఎంపిడిఒలు సర్వే చేయాలని ఒత్తిడి చేస్తుంటే, మరోపక్క తహశీల్దార్లు ఎంఎల్‌సి ఓట్లు అర్జెంటు అని విఆర్‌ఒలను, బిఎల్‌ఒగా పని చేస్తున్న సచివాలయ సిబ్బందిని కార్యాలయాలకు రమ్మని పిలవడం వల్ల ఎటు చెప్పలేక విఆర్‌ఒలు, గ్రామ సచివాలయ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారన్నారు. వెంటనే అధికారులు విఆర్‌ఒలపై, సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు.

శ్రీనివాసరావుకు టిడిపి శ్రేణుల సత్కారం

ప్రజాశక్తి - కలిదిండి



శ్రీనివాసరావును టిడిపి శ్రేణులు

అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన అంద్రాజు శ్రీనివాసరావును టిడిపి శ్రేణులు కలిదిండిలో ఘనంగా సన్మానించారు. పార్టీ పట్ల అంకితభావం, పోరాట పటిమ కలిగిన అంద్రాజు శ్రీనివాసరావు సేవలను గుర్తించి అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. 1993లో జరిగిన కైకలూరు ఉప ఎన్నికల నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, గ్రామ, మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో అనేక పదవులు చేపట్టి, ఉమ్మడి రాష్ట్రంలోనూ, నేడు రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా పనిచేసి మంచి గుర్తింపు పొందారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో బలంగా ఉన్న అగ్నికుల క్షత్రియుల నియోజక వర్గాలతో పాటు కైకలూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ, ఏలూరు ఎంపీ అభ్యర్థుల గెలుపునకు బిసి సామాజిక తరగతి, అగ్నికుల క్షత్రియ సామజిక తరగతిని ఏకతాటి పైకి తీసుకొచ్చేలా చేసిన కృషికి రాష్ట్రస్థాయిలో తగినంత గుర్తింపు రావడంతో అంద్రాజు శ్రీనివాసరావును ఆ పదవి వరించిందని నాయకులన్నారు. టిడిపి మండలాధ్యక్షులు పోకల జోగిరాజు, ఎఎంసి మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, డిసి మాజీ ఛైర్మన్ ముద్దం భోగేశ్వరరావు, నాగిడి బ్రహ్మం, కోకా తాతాజీ, రాజనాల మణికంఠ, బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి, అంకాల బోసు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 15 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి చేసినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి చేయడానికి రక్త దాతల సహకారం మరువలేనిదన్నారు. తలసేమియా చిన్నారులకు వారి సహాయకులకు 40 మందికి ఉచిత భోజనం ఏర్పాట్లు చేసిన సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దేవినేని భాస్కరరావుకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కుక్కునూరు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కుక్కునూరు మండల కమిటీ సమావేశం అశ్విని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన విడుదల చేయాలని, 8 నెలల బకాయిలు, హాస్టల్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలని, జిఒ నంబర్ 82 ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ అండ్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని రద్దు చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, జిఒ నంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించాలని లెనిన్ డిమాండ్ చేశారు. మండలంలో విద్యార్థులకు బస్ సౌకర్యం లేకపోవడంతో నెలకు వెయ్యి రూపాయల నుంచి రెండు వేలు ఖర్చవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా విలీన మండలాల విద్యార్థుల సమస్యలకు పరిష్కారం దొరకడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.లక్ష్మణ్ కుమార్, సభ్యులు ప్రవళిక, సాయి భాస్కర్, ప్రేమ కుమారి పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాపోరు యాత్రలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నిడమర్రు

ప్రజాపోరు యాత్రలో సిపిఎం నాయకులు

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాపోరు యాత్రలో భాగంగా మండలంలోని అడవికొలను, ఎనికేపల్లి గ్రామాల్లో సిపిఎం నాయకులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు కోన శ్రీనివాసరావు, గౌర సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు, డ్రెయినేజీలు వెంటనే నిర్మించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలగలేటి మోహన, లావేటి సోంబాబు, కానూరు రాజు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

కొయ్యలగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

పోలవరం సబ్ డివిజన్ కొయ్యలగూడెం పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌సి ప్రతాప్‌శివకిషోర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డుల నిర్వహణపై సమీక్షించారు. సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్, పరిసరాలను సందర్శించి పోలీస్‌స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలని సూచించారు. లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించి పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ విధుల్లో పోలీసులు మెయింటేన్ చేసే ప్రతి రికార్డును సమీక్షించారు. కొయ్యలగూడెం పోలీసులు గతంలో సీజ్ చేసి స్టేషన్ ఆవరణలో ఉంచిన వాహనాలు ఏఏ నేరాలకు సంబంధించినవో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను ఎస్ఐ, సిఐలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఇసుక, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటుసారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారలకు అడ్డుకట్ట వేయాలన్నారు. లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభయ మహిళా రక్షక దళాలను స్కూల్ వద్ద, కాలేజీల వద్ద బస్టాండ్ వద్ద, గస్తీ తిరిగేలా మహిళా సిబ్బందిని వినియోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.


మాట్లాడుతున్న ఎంపీ మహేష్‌కుమార్

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారులు, రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు వినతి పత్రాలు అందించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని ఆయన మీడియాతో మాట్లాడారు. మెడికల్ ట్రిపుల్ ఐటీ కళాశాలలో ప్రయోగశాలకు అవసరమైన పరికరాలు సమకూర్చేందుకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎన్‌టిపిసి చైర్మన్‌ను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపే దిశగా తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ఆ వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంటును ఇండస్ట్రియల్ జోన్‌గా తయారు చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వాడకం తప్పనిసరని ఏలూరు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం అన్నారు. నగరంలోని ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఏలూరులోని ద్విచక్ర వాహనాలను విక్రయించే ద్విచక్ర వాహన డీలర్లతో జిల్లా ఉప రవాణా కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాము, జంగారెడ్డిగూడెం ఆర్‌టిఒ మదాని మహమ్మద్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, సిబ్బంది, నగరంలో ద్విచక్ర వాహన అమ్మకాలు జరిపే డీలర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు శ్రీకృష్ణదేవరాయ మున్సిపల్ హైస్కూల్‌లో జాతీయ బాలల హక్కుల దినోత్సవ వేడుకల ప్రారంభ సందర్భంగా బాల బాలికలకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జాతీయ బాలల హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం, బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్ విధి విధానాల గురించి అవగాహన కల్పించారు. బాలలకు ఉన్న ప్రధానమైన బాలల న్యాయ రక్షణ సంరక్షణ చట్టం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, గర్భస్థ శిశులింగ నిర్ధారణ చట్టం, బాలలకు సంబంధించిన ఇతర చట్టాల గురించి వివరించారు. అంతేకాకుండా ప్రతి ఒక్క చిన్నారి విద్యార్థి దశలో వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ వారు తెలియజేస్తున్న మంచి విషయాలను గమనిస్తూ నేర్చుకుని విద్యార్థి దశలో పాటించినట్లయితే వారికి ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. స్థానిక ఐసిడిఎస్ సిడిపిఒ బి.పద్మావతి మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవల గురించి, ఆ శాఖ ద్వారా అందించే పోషక పదార్థాల విలువల గురించి, బాలికలు ఆరోగ్యపరంగా ఏ రకమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. అంతేకాకుండా జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి బాలికలకు సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి పాఠ్యాంశాన్ని అర్థం చేసుకుని మంచిగా చదువుకుని జీవితంలో స్థిరపడి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని తెలిపారు.

16న సిఆర్ రెడ్డిలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 16వ తేదీన సర్ సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాల ఆడిటోరియంలో గ్రాడ్యుయేషన్ డే (కాన్వొకేషన్) నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ.రామరాజు, డిగ్రీ కరస్పాండెంట్ డాక్టర్ కెఎస్.విష్ణుమోహన్, పీజీ కరస్పాండెంటు శ్రీనివాసరావు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ ఆచార్య వై.శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2022లో సర్ సిఆర్.రెడ్డి అటానమస్ కళాశాలలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఒరిజినల్ డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు తమతో పాటు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని తీసుకురావాలని తెలిపారు.

గ్రామీణులకు ఉచిత వైద్య శిబిరాలు దోహదం

ప్రజాశక్తి - టి.నరసాపురం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని మక్కినవారిగూడెం సర్పంచి ఎం.గోపాలరావు అన్నారు. మండలంలోని మక్కినవారిగూడెం సచివాలయంలో బుధవారం మోండలేజ్ కంపెనీ, అప్రో సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు వంగాయగూడంలోని గుడ్ సమరిటన్ కేన్సర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యురాలు బ్లెస్సీ, వారి బృందం 185 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి గోపాలరావు మాట్లాడుతూ మోండలీజ్ అప్రో సంస్థలు అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.పద్మశ్రీ, పీల్డ్ ఆఫీసర్ ఎల్.అశోక్, కో-ఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు టౌన్‌లో ఉన్న ఎస్ఆర్ఆర్ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థులకు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాల గురించి, మత్తు పదార్థాలు వాడకం ద్వారా కలిగే అనర్థాల గురించి బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు ఎస్ఐ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాను అవసరం మేరకే వాడాలని, అతిగా స్పందిస్తే సైబర్ నేరాలకు గురవుతారని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కి సమాచారం అందిస్తే సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలని సూచించారు.

20న మాదిగల ఆత్మీయ సమావేశం

చాట్రాయి : ఈ నెల 20వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే మాదిగల ఆత్మీయ సమావేశానికి మండలంలోని మాదిగలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ కంకట వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. మండలంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ చేయడం న్యాయమైనదన్నారు. గత నెలలో సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో మొట్టమొదటిసారిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణమాదిగ విజయవాడలో 20వ తేదీన జరిగే మాదిగల ఆత్మీయ సమావేశానికి రానున్నరని చెప్పారు. మండలంలోని మాదిగలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ మొలుగుమాటి రవిరామ్ మాదిగ, చాట్రాయి మాజీ సర్పంచి కోట జోషి మాదిగ, ఎంపిటిసి మాజీ సభ్యులు కలపాల రమేష్ మాదిగ, కొమ్ము సుజాన్‌రావు మాదిగ, కంచిపోగు పున్నమయ్య మాదిగ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

సిపిఎం మండల కార్యదర్శిగా జీవరత్నం

జంగారెడ్డిగూడెం మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

సిపిఎం జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శిగా ఎం.జీవరత్నం తిరిగి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎం జంగారెడ్డిగూడెం మండల 15వ మహాసభ మైసన్నగూడెం గ్రామంలో 12వ తేదీ మంగళవారం నిర్వహించారు. మూడేళ్ల కాలంలో పేద ప్రజల సమస్యలపై రైతులు, వ్యవసాయ కార్మికులు, దళితులు, మహిళల సమస్యలు, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలపై సిపిఎం మండల వ్యాప్తంగా పని చేసిందని ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తులో పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ హాజరై పలు సమస్యలపై చర్చించారు. భవిష్యత్తు ప్రాణాళిక తీర్మానాలపై మాట్లాడారు. అనంతరం ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా ఎన్నికైన ఎం.జీవరత్నం మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, మండలంలోని వేలాది ఎకరాలు ల్యాండ్ సీలింగ్ భూములు, ప్రభుత్వ భూములు, ఎర్రకాలువ ప్రాజెక్టు మిగులు భూములు ఉన్నాయని, ఈ భూములు ప్రతి దళిత పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున ప్రభుత్వం రెవెన్యూ అధికారులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే కార్మికుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ రేటు ప్రకారం ఎకరానికి రూ.40 లక్షలు ఇవ్వాలని రైతులు కోరుతున్నప్పటికీ వారి డిమాండ్లు పెడచెవున పెట్టి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరలు రైతులకు ఇవ్వటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దళితులకు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు అమలు చేసి దళిత పేటలో ఆ నిధులు వినియోగించాలని, గ్రామాల్లో దళితులకు శ్మశాన భూముల సమస్య తీవ్రంగా ఉందని, ఈ శ్మశాన భూముల సమస్య పరిష్కరించాలని కోరారు. మండలంలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఈ మహాసభలో నూతన మండల కమిటీ సభ్యులుగా జోడే సూర్యచంద్రరావు, జి.సూర్యకిరణ్, బి.రాంబాబు, ఎ.ప్రభాకరరావు, యాగంటి సీత, పటాన్ మస్తాన్, ఎన్.నాగరాజు, వి.నరసరావు, పూసం దుర్గ, బొక్క వెంకటేష్, టి.రాజశేఖర్, ఎన్.వెంకటేశ్వరరావు మొత్తం 13 మంది మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీ సభ్యులకు, మహాసభ ప్రతినిధులకు, పార్టీ కార్యకర్తలకు, జిల్లా నాయకులకు జీవరత్నం ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో పేద ప్రజల కార్మికుల పక్షాన ఉద్యమాలు, పోరాటాలే ధ్యేయంగా పేదల పక్షాణా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం తీర్మానాలు ప్రవేశపెట్టారు. సమస్యలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, ఈ సమస్యలపై రానున్న రోజుల్లో సిపిఎం మండల వ్యాప్తంగా పనిచేస్తుందని తెలిపారు.

సిబ్బందితో కార్యాలయ శుభ్రత పనులు

అధికారుల తీరుపై గ్రామస్తుల విమర్శ

ప్రజాశక్తి - కామవరపుకోట

మండల మహిళ సమాఖ్యలో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి సమీపంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో బూజులు దులుపుతూ, గోడలకు వాటరింగ్ చేస్తూ స్థానికులకు కనిపించారు. వివరాల ప్రకారం... ఐకెపి వెలుగు కార్యాలయం స్థానిక కొత్తూరులోని ఒక అద్దె భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే పాతూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న భవనంలో గురువారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించడానికి భవనంలోపల చీపురుతో బూజులు తుడుస్తూ ఇద్దరు మహిళా సిబ్బంది, వాటర్‌తో గోడలు కడుగుతూ ఇద్దరు పురుష సిబ్బంది స్థానికులకు కంటపడ్డారు. దీంతో అధికారులు దిగువ స్థాయి సిబ్బందితో ఆఫీసు సేవలు చేయించకుండా ఇలాంటి పనులు చేయించడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో నవంబర్ 14 బాలల దినోత్సవం సంధర్భముగా పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రాధికారాణి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని, ప్రతిరోజు విద్యార్థులు ఆటల ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ బావిశెట్టి వీరయ్య, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. జూనియర్ విభాగం వంద మీటర్ల బాలుర పరుగు పందెంలో విజయ్ కుమార్ ప్రథమ, హేమంత్ ద్వితీయ, సాయిహర్ష తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల బాలుర పరుగుపందెంలో విజయ్‌కుమార్ ప్రథమ, సాయిహర్ష ద్వితీయ, కరుణాసాగర్ తృతీయ బహుమతి సాధించారు. బాలకల వంద మీటర్ల పరుగుపందెంలో మేఘున ప్రథమ, నందిని ద్వితీయ, దేవిశ్రీ తృతీయ బహుమతి సాధించారు. 200 మీటర్ల బాలికలపరుగు పందెంలో ప్రథమ బహుమతి మేఘున, ద్వితీయ బహుమతి నందిని, తృతీయ బహుమతి దేవిశ్రీ విజయం సాధించారు. ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మి, విఠల్ బాబు, బాలు, సాకారవి, కోటేశ్వరమ్మ, సౌజన్య, మోహన్‌రావు, కృష్ణవేణి, రాధిక నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి, నారాయణ, రంగారావు, శిరీష పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోరుతూ వినతి

ప్రజాశక్తి - కుక్కునూరు

ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌ను ఏలూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిడిపి కుక్కునూరు మండలాధ్యక్షులు ముల్లిశెట్టి నాగు వారి బృందంతో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రం కుక్కునూరు మండలంలోని ఉండేదని, గత ప్రభుత్వం అక్కడ నుంచి తీసివేసిందని తెలిపారు. కుక్కునూరులోనే పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఎవరైనా చనిపోతే వారిని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్‌కి తీసుకెళ్లాక పోస్టుమార్టం అనంతరం ఇంటికి తీసుకురావాలంటే రెండు, మూడు రోజులు పట్టేదన్నారు. అటువంటి సమస్య లేకుండా కుక్కునూరు ఏరియా హాస్పిటల్‌లోనే పోస్టుమార్టం చేసే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు ఎంపీకి వినతిపత్రం అందించారు. ఎంపీని కలిసినవారిలో కుక్కునూరు ఉపసర్పంచి పిచ్చుక రాజు, టిడిపి కుక్కునూరు మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, రమణ రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

15న కొల్లేరు పరిరక్షణకు సదస్సు : సిపిఐ

ఏలూరు అర్బన్ : కొల్లేరు సరస్సు పరిరక్షణకు సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఆర్ఆర్.పేటలో ఉన్న సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సదస్సు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో సిపిఐ జాతీయ సమితి కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, కొల్లేరు సరస్సు పరిరక్షణ కోరే అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణచైతన్య విజ్ఞప్తి చేశారు.

యువతిని మోసగించిన యువకుడు అరెస్టు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసి మోసగించిన యువకుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వెలగపాడు గ్రామానికి చెందిన బొడ్డు వంశీ (24) అదే గ్రామానికి చెందిన తనను ప్రేమ పేరుతో నమ్మించి శారీరకంగా అనుభవించాడని, పెళ్లి చేసుకోకుండా మోసగించాడని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు యువకుడిని అరెస్టు చేసి చింతలపూడి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

మొబైల్ బోధి బస్సు ప్రారంభం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఇన్‌ఛార్జి ఐటిడిఎ పిఒ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో బాల బాలికలకు పుస్తకల ప్రదర్శన కోసం మొబైల్ బోధి బస్సు ఏర్పాటు చేశారు. ఏజెన్సీలో ఉన్న అన్ని మండలాల గ్రామాల్లో బోధి బస్సు ద్వారా పిల్లలకు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుట్టాయగూడెం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో బోధి బస్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో చిన్న పిల్లలకు మొబైల్ బస్సు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసి సదరు పుస్తకాల్లో ఉన్న విషయాల గురించి బాల బాలికలకు తెలియజేసి చిన్న పిల్లలకు అర్థమయ్యే భాషలో పుస్తకాల్లో ఉన్న చిన్న చిన్న కథల గురించి జెసి పి.ధాత్రి రెడ్డి, ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్ వివరించారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామంలో స్కూల్ నిర్మాణానికి సహాయం చేయాలని జెసిని కోరారు. సంపూర్ణమైనటువంటి సహాయ సహకారాలను అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరం డిఎస్‌పి వెంకటేశ్వరరావు, పోలవరం ఎస్ఐ బాల సురేష్ బాబు, ఐటిడిఎ ఎపిఒ నాయుడు, స్థానిక తహశీల్దార్, ఐటిడిఎ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

60 మందికి కళ్లజోళ్లు అందజేత

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఆయనో ప్రభుత్వ వైద్యులు.. అందరిలా కాకుండా దయాగుణంతో తన ఊరు అచ్చియ్యపాలెం వాళ్ళ ఆరోగ్యం కోసం పలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైన వైద్యసాయం అందిస్తున్నారు. ఇటీవలే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు కూడా. నల్లజర్ల పిహెచ్‌సిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న మండలంలోని అచ్చియ్యపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ తెల్లం గంగాధరరావు ప్రపంచ దయా దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చియ్యపాలెం కమ్యూనిటీ హాల్ ఆవరణలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. పూర్తి గిరిజన ప్రాంతమైన అచ్చియ్యపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 60 మంది గిరిజనులకు కళ్లజోళ్లు అందించి అందరి మన్ననలు అందుకున్నారు. డాక్టర్ గంగాధర్ దయాగుణానికి, స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ సేవాగుణం ఉచిత వైద్య శిబిరాల నిర్వాహణకు తోడైంది. కంటి సమస్యలున్న వారికి సుమారు రూ.30 వేల వ్యయంతో 60 మందికి కళ్లజోళ్లను ఆమెన్ ట్రస్ట్ అందించేందుకు సాయం చేసింది. డాక్టర్ గంగాధర్‌ను, సాయం అందిస్తున్న ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజలిన్ అశోక్‌ను అచ్చియ్యపాలెం గ్రామ సర్పంచి కుంజా వెంకటేశ్వరరావు ప్రజలందరి సమక్షంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జివివి.ప్రసాద్ పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని నూతిరామన్నపాలెం, అచ్చియ్యపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పంట సాగు చేసే రైతులు తుఫాను వల్ల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున వరి కోతలు మూడు రోజులపాటు వాయిదా వేయాలని ఇప్పటికే కోతలు కోసిన ధాన్యాన్ని సురక్షితమైన ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలని, వర్షాల వల్ల ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రబీ సీజను పంటలు వరి, మొక్కజొన్న, అపరాలు వంటి పంటలకు పంటల బీమా చేయించుకోవాలని, వరి పంటకు ఎకరాకు రూ.500, మొక్కజొన్న పంటకు రూ.483, అపరాలు, మినుము, పెసర పంటకు రూ.60 చొప్పున ప్రీమియం కట్టాలని తెలిపారు. పంటల బీమా డిసెంబర్ 15వేగ్ లోపు ప్రీమియం స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా చెల్లించాలని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వేరుశనగ పంటను పరిశీలించి సాగు విధానంలో తగిన సలహాలు, సూచనలు తెలిపారు.

ముదినేపల్లి : మండలంలోని కొర్రగుంటపాలెం, పెదగొన్నూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ మాట్లాడుతూ రైతులు ఎరువులను భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా నిర్దేశిత మోతాదులోనే వాడాలన్నారు. రానున్న రబీ కాలంలో వేయబోయే మినుముకు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి రసం పీల్చు పురుగుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. రానున్న రబీ కాలంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులందరూ తమకు సమీపంలోని మీసేవ కేంద్రంలో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మండవల్లి : అపరాల సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారిని షేక్ జరీనా పేర్కొన్నారు. మండలంలోని పుట్లచెరువు, మండవల్లి, కొర్లపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరితో పాటు అపరాల సాగు కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. విబిఎన్ 8 రకం మినుము విత్తనం రాయితీపై రైతులకు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనంతరం వ్యవసాయ రంగంలోని స్కీములు రైతులకు వివరించడంతోపాటు అపరాల సాగులో తీసుకోవాల్సిన మెలకువల గురించి తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖరబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం పది గంటలకు ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, వివిధ జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు.

ముసునూరు : నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ముసునూరు గ్రంథాలయాధికారిణి టి.రాజేశ్వరి తెలిపారు. ఆమె బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాస్థాయి గ్రంథాలయాధికారి వి.రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వినోదం, సంస్కృతం, డిబేట్ ఇలా పలు అంశాలపై కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ముదినేపల్లి : ముదినేపల్లి, గురజ శాఖ గ్రంథాలయాల్లో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రంథాలయాల నిర్వాహకులు ఎం.శ్రీదేవి, జి.ఝాన్సీ తెలిపారు. 14న ఎంఎల్‌ఎ కామినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తారన్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 17న 9, 10 తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, 18న, 7,8,9,10, తరగతిల విద్యార్థులకు క్విజ్ పోటీలు, 19న మహిళలకు ముగ్గులు పోటీలు, 20న పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని ఎస్ఆర్ఆర్.బాయ్స్ జెడ్‌పి హైస్కూల్ ఆవరణలో ఉన్న ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో బుధవారం నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయ అధికారి బిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చే శా వ ం ని తెలిపారు.

చర్చిని ఢీకొట్టిన లారీ

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం నుంచి గణపవరం వైపు వెళ్తున్న చేపల లోడు లారీ బ్రేక్ ఫెయిలై స్థానిక కృష్ణుడి మలుపులో చర్చిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చర్చి పాక్షికంగా ధ్వంసమైంది. లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

S.R.K.R. ENGINEERING COLLEGE (AUTONOMOUS)
Accredited by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada,
NAAC with A+ Grade, CHINNA AMIRAM (PO) :: BHIMAVARAM, W.G.Dt.
☎ 98488 23332

ADMISSION NOTIFICATION FOR M.Tech
(CATEGORY-B ADMISSION: 2024-2025)

Candidates seeking admission into **M. Tech** Courses under Category-B admission for the **academic year 2024-25,** shall contact college office along with original certificates on or before **18-11-2024, 5.00PM.**
The admissions will be made as per guidelines from APSCHE
PRINICIPAL

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT KOVVUR, W.G.DT.
M.V.O.P.No: 81/2023.

Between:
1. Devarapalli Divya Vani and another ...**Petitioners**

And

1. Sri. A.Anand Kumar and others ...**Respondents**

Notice to 4th Respondent.

4thRespondent: Devarapalli/Andru Sindhu, D/o. Andru Narasimharao @ Tirupatayya, Ex W/o. Devarapalli Naveen Kumar, Aged 27 years, Female, Hindu, R/o. Muppinavarigudem Village, Buttaigudem Mandal, Eluru Dt,. Jangareddygudem PJCJC.

In the above matter you are the 4th Respondents and for your appearance the case was posted to **05-12-2024**. On that day you can appear on your own or through an Advocate before the Hon'Ble court at **10.30** A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'Ble court)
Koduri Narasimha Rao
Advocate
Kovvur, E.G.Dt., A.P.

విద్యార్థులకు 50 ప్లేట్లు అందజేత

ముసునూరు : రమణక్కపేట గ్రామానికి చెందిన గోళ్ల రమేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 50 భోజన ప్లేట్లు, రూ.పది వేల విలువైన నోటీసు బోర్డును వితరణగా ఇచ్చారు. వీటిని నూజివీడు ఉప విద్యాశాఖాధికారి సేవ్య నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు అందించారు.

LOST EMERGENCY CERTIFICATE

I, POTABATTULA DURGA PRASAD, son of Venkatarao, residing at Door No. 45-2-14, Velamgudem, Palakollu - 534260, West Godavari District, Andhra Pradesh, India, Aadhaar Number: 947795102600, hereby states that in 2011, I had to urgently travel to India and obtained an Emergency Certificate with the number 866524 through the Indian Embassy. However, after arriving in India, I have misplaced this certificate. If anyone finds it, please hand it over to the address mentioned above or to the Palakollu Police Station. Meanwhile, if I find the certificate myself, I will submit it to the Palakollu Police Station.

Contact Number: 7799156484

పేరు మార్పు ప్రకటన

మొలుగుమాటి సుకన్య (కొత్తపేరు), తండ్రి మొలుగుమాటి నాగేశ్వరరావు, వయస్సు 24 సంIIరాలు, R/o. D.No.3-79, పోలవరం, చాట్రాయి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521214 నా ఆధార్ నెం.5715 1403 2442 అడ్రస్‌లో నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును మొలుగుమాటి చుక్కమ్మ (పాతపేరు) తండ్రి మొలుగుమాటి నాగేశ్వరరావు నుండి మొలుగుమాటి సుకన్య (కొత్తపేరు)గా మార్చుకుంటున్నాను. తదుపరి ఇక నుండి నా లావాదేవీల కోసం నా కోసం నా కొత్తపేరును ఉపయోగించవలెను.

మొలుగుమాటి సుకన్య, D/o.నాగేశ్వరరావు
డోర్.నెం.3-79, పోలవరం,
చాట్రాయి మండలం, కృష్ణాజిల్లా.

మహారాజశ్రీ భీమవరం 2nd అడిషనల్ సివిల్ Judge (జూనియర్ డివిజన్) మరియు 1st క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో
ఓ.ఎస్.551/2022

వాది : వరద నాగరాజు, S/o.సత్యనారాయణ, వార్డు నెం.16, ఆకివీడు, ప.గో.జిల్లా.
ప్రతివాదులు : బతిన సత్యవతి, వైఫ్ ఆఫ్ సత్యనారాయణ, అసిస్టెంట్, యూనియన్ బ్యాంకు, ఆకివీడు.

Order 5 Rule 20 C.P.C. ప్రకారం
ప్రతివాదికి నోటీసు

పై నెంబర్ ఓ.ఎస్‌లో ప్రతివాదికు కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిన అమలు జరగనందున కోర్టు వారు దావాను ది.13.12.2024 తేదికి వాయిదా వేసినారు. కావున ప్రతివాది పై తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటలకు హాజరై మీ సంజాయిషీ తెలుపుకోవలసినదిగాను లేని పక్షంలో మీ పరోక్షంలో ఓ.ఎస్ తీర్మానం కాబడునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

భీమవరం — **మోగంటి శివకృష్ణ**
ది.13.11.2024 — వాది తరుపు లాయర్.
సెల్: 98485 39039

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.13/2024

బిట్వీన్:
ఆళ్ళ రాంబాబు ...**పిటీషనరు**
మరియు
సంకు శ్రీనివాసరావు వగైరాలు ...**రెస్పాండెంట్లు**

పై నెంబరు గ్రంథములో పిటిషనరు అయిన ఆళ్ళ రాంబాబు, తండ్రి సూర్యనారాయణ, బువ్వనపల్లి గ్రామ కాపురస్తుడు యీ క్రింద పేర్కొన్న రెస్పాండెంట్లుపై ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయించమని పిటిషను దాఖలు చేసుకొన్నాడు.

రెస్పాండెంటు : 1.సంకు శ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ బువ్వనపల్లి 2.సంకు శ్రీనివాసరావు, తండ్రి వెంకట్రావు బువ్వనపల్లి 3.అంబటి సంజీవరావు, తండ్రి సుబ్బారావు, నిడమర్రు 4.మండా రవిశ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ అనే సత్యం, నిడమర్రు 5.చిక్కా సూర్య కుమారి, భర్త సూర్యచంద్రరావు, 6.గొర్లి భవాని, భర్త శ్రీనివాస్, బువ్వనపల్లి 7.వుయ్యూరి భీమరాజు, తండ్రి శ్రీనివాసు, బువ్వనపల్లి 8.వెలగలేటి సుబ్బలక్ష్మి, భర్త సుబ్బారావు, బువ్వనపల్లి 9.కోడూరి పెదమాణిక్యాలరావు, తండ్రి నాగమునేశ్వరరావు 10.తెలగరెడ్డి వరప్రసాద్, తండ్రి రామకృష్ణ, గణపవరం 11.తెంటు రామకృష్ణ, తండ్రి కన్నయ్య, గణపవరం 12.బండారు సింహాచలం, తండ్రి రాముడు, గణపవరం 13.తాడి రామకృష్ణ, తండ్రి రాముడు, గణపవరం 14.తాడి దుర్గభవాని, భర్త సింహాచలం, గణపవరం 15.మందల దానయ్య, తండ్రి రామారావు, గణపవరం 16.కూసంపూడి సుబ్బరాజు, తండ్రి రామభద్రిరాజు, గణపవరం 17.సంకు సుబ్బారావు, తండ్రి జగ్గయ్య, బువ్వనపల్లి 18.సమయం సుబ్బారావు, తండ్రి నాగేశ్వరరావు, బువ్వనపల్లి 19.తోపు ఏసుబాబు, తండ్రి రామారావు, బువ్వనపల్లి 20.బేతపూడి ప్రశాంత్, తండ్రి అభిమన్యుడు, ఎనికేపల్లి 21.చిన్నంశెట్టి వీరాస్వామి, తండ్రి శివరాంబాబు, అడవికొలను 22.అల్లుమోలు శ్రీరంగ, తండ్రి భాస్కరరావు, బువ్వనపల్లి 23.అల్లుమోలు గణేష్, తండ్రి విష్ణుమూర్తి, బువ్వనపల్లి 24.చిట్టూరి లక్ష్మి రాజేశ్వరి, భర్త అన్నవరం, బువ్వనపల్లి 25.సందా సోమశేఖర్, తండ్రి సత్యనారాయణ, బువ్వనపల్లి 26.సంకు విజ్ఞాన చక్రవర్తి, తండ్రి సత్యనారాయణ, బువ్వనపల్లి 27.మసినాని సూర్య ప్రకాషరావు, తండ్రి పెద్దాచార్యులు 28.బెజవాడ ఏసు ప్రకాశం, తండ్రి పాపారావు, పాలకొల్లు 29.బెజవాడ సూర్యాకాంతం, భర్త పాపారావు, పాలకొల్లు 30.బెజవాడ బ్యాలగ్రాసె, భర్త ఏసు ప్రకాశం 31.నాయ్డు సద్గురుమూర్తి, తండ్రి పల్లారావు 32.రామినీడి వెంకటేష్, తండ్రి సత్యనారాయణ, రావిపాడు 33.కొత్తపల్లి వెంకటలక్ష్మి, భర్త శ్రీనివాసరావు, తణుకు. 34.వడ్డి ఏసు వరప్రసాద్, తండ్రి చంద్రరావు, సీతాళం కొండేపాడు 35.సలాది రత్న దుర్గ, భర్త చిన అప్పన్న.

ఇంకను ఎవరికయిన అభ్యంతరములు వగైరాలు ఉన్నపై కోర్టు వారి యదుట ది.**25-11-2024** తేదీన స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరములు తెలుపుకొనవచ్చును.

పి.ఆంజనేయరాజు, అడ్వకేటు,
తాడేపల్లిగూడెం. సెల్:98480 18256